కథానిక:

# "చెడావు మాన్యం"

వేసంకాలం – చైత్రం – వైశాఖం–జ్యేష్ఠం మూడు మాసాలు ఇంచుమించు గడ్డు రోజులు. శిస్తులు వసూళ్లు కావు. ఎక్కడ చూసినా బీటలు వేశివుంటాయి భూములన్నీ –

చైత్రమాసం ప్రవేశించి 15 రోజులైంది. రాజుగారు రాజకీయాలు చూచుకుంటున్నారు.

"క్రిందటి సంవత్సరంకూడా మూడు తాలూకాల జమాబందీ వుండిపోయింది. ఈ సంవత్సరం తప్పకుండా జరపాలి. లేకపోతే చాలా సొమ్ము 'తఖరరు'లో ఉండిపోతుంది." అన్నారు దివాంజీగారు.

"ఈసారి జమాబందీ చాలా రోజులు అయేటట్టుంది. వేసంకాలం అంతా అక్కడే గడుస్తుంది కాబోలు" అన్నారు రాజుగారు.

"చిత్తము - వేసంకాలపు శోష పుట్టకుండా అన్నీ ఏర్పాటులు చేయిస్తాను. ఎప్పుడూ నీరుండే మన గేనరాపల్లి గ్రామంలో మకాము చెయ్యొచ్చు" అన్నారు దివాంజీగారు.

"అన్ని సౌకర్యాలకీ అందుబాటులలో ఉంటుందా! ఆ గ్రామం."

"కొండలోనుంచి జలం పుట్టి ఏటిలోకి వస్తూ వుంటుంది. చెన్నంగి కొబ్బరినీరులాగ ఉంటుంది రుచి. ఆ ఏటినీరు ఫలరుసాలకు కూడా యిస్తూవుంటారు జిల్లాన చీదటం నే నిప్పటికి వినలేదు." అన్నారు దివాంజీగారు.

"నీటి సదుపాయం అలాగే ఉన్న గ్రామంలో కూడా శిస్తుబాకీలు, దావాలు డిక్రీలు జరగడం ఎందుచేత?" అన్నారు రాజుగారు.

"ప్రతీపల్లెలోను పురాణపఠనం, భజన కోవిల ముఖ్యంగా ఉంటాయి. అ. చ. తప్పకుండా జరుగుతాయి. పురాణం అయిన తర్వాత ప్రతీఘట్టం విమర్శిస్తూ వుంటారు. రామరాజ్యంలో భూమాతకి కరువు లేదు. అసలు శిస్తే లేదు. పసుకి పచ్చ పసుపు పుచ్చు కొని ... మాసాలు యేమీ యియ్యనక్కరలేదు. యిదురులవారు చెప్పిన నీతికి మించిన నీతిలేదు. అట్టే బకాయిలు కూడా లేవు మన గ్రామంలో" కరణంగారు దస్తుకత్తందారుడు చెప్పినారు.

"మర్మంలేని మాటుంటే అందరిని ఆకర్షిస్తుంది. ఆ కాలంలో రైతోడిమీదికి యిప్పుడులాగ ఇంతమంది ఉద్యోగస్తులెక్కడరా," అని అంటూ పోలయ్య, గవరయ్య, గంగనాయుడు విమర్శిస్తూ అంటారు.

"మేమంటే రైతాంగానికి చాలా భక్తని విన్నాము." అన్నారు రాజుగారు.

"రైతులకు తమకు మధ్య చాలామంది ఉద్యోగస్తులు వున్నారు. తమకు కబురు చేరేసరికి అనేకమార్పులు చెందుతుంది."

శ్రీ నిడుదవోలు సూర్యనారాయణ

"మేమే యీమాటు జమాబందీ స్వయంగా జరుపుతాము. ఏర్పాటులు చేయించండన్నారు రాజుగారు

"చిత్తం." అన్నారు దివాంజీగారు.

బయలుదేరేరు రాజుగారు-ఖాసానౌకర్లు రైనాతీ బంట్రోతులు, తురుష్క సవారులు, లష్కర్ అంతా బయలుదేరింది.

రాజుగారు జమాబందీ చేస్తున్నారని చూడ్డానికి, పిర్యాదులకి దరఖాస్తులు పట్టుకొని వచ్చారు.

అన్నీ పుచ్చుకొని సుమాస్తాగారు ఆఫీసు ముద్దలు వేస్తున్నారు.

ఒక మహజరు వచ్చింది-అందులో ఇలా ఉంది. చిట్టివలస గ్రామం సర్వే నెం 29/ఎఫ్ జిరాయితీ పల్లంకి వచ్చే గడ్డకాలువ మూతేళ్ళక్రితం ఇటికె, సున్నంతో కట్టింగాగు. ఆ సంవత్సరమే వరదలికి కొట్టుకొనిపోయింది. ఏలినవారికి వెంటనే మహజరు పంపుతున్నాము. తరువాత ఇంజనీయరుగారికి పంపించుకున్నాము. తాలూకా అమీను గారు ఓవరుశీయరుగారు మా గ్రామం వచ్చి మూడురోజులు మకాముచేసి తణిఖీచేసి వెళ్లిపోయినారు. సముద్దారుగారు శిస్తు అడగడమే కాని యీ విషయం చెప్పితే రెండు డిపార్టుమెంట్లు పనికలిసి చెయ్యాలి, అనడం, పెద్ద ఉద్యోగస్తులు పొమ్మంటే వారి శరీరం కాపాడాలి మనం - అందుకు ఏర్పాటులకి కొంత సొమ్ము ఖర్చవుతుందని చెప్పి శిస్తు అడగడం. లేకపోతే సమ్మెరీ అండం.

"ఏ ఉద్యోగస్తులు వూరికొచ్చినా ఏర్పాటులన్నీ మేమే చేస్తున్నామండీ. కనికరం లేకపోయిందండి మహాప్రభూ!" అని ఒక పెద్దరైతు మొరపెట్టేడు.

రాజుగారికి తల తిరిగినట్లయింది.

"ఈ విషయాలు మా కెప్పుడూ తెలియజేయడం లేదేం దివాంజీగారూ?" అన్నారు రాజుగారు.

"నా కేమీ తెలియజేయలేదు. ఏమండీ - సూపరువైజరుగారు." వారు అమీనుగారిని, అమీను సముద్దారుగారిని పేదరాశిపెద్దమ్మ కథలాగ అడిగేరు.

ఇది వింటూన్న రాజుగారికి అయోమయంగా ఉంది. ఇవాళకి చాలించండి జమాబందీ అంటూ లేచిపోయేరు.

జమాబందీ జరుగుతోంది రాజుగారికి అన్నివిధాలా హైరాణా పడుతున్నారు. వేసంగి గాడ్పులు హెచ్చుగా వున్నాయి. రాత్రులు కూడా నిద్దుర పట్టడంలేదు. అందుచేత ఏటియిసక తెప్పించి గుండ్రంగా అడుగెత్తున పోయించి దానిలో మంచం వేయించి పడుకున్నారు. తగ్గలేదు. ఒంటిమీద బట్ట వేసుకోడానికి కూడా చికాకుగా ఉంది - హాహాకారాలు ఎత్తిపోతున్నారు. 'పిలవండి వైద్యరత్నంగారిని' అని అన్నారు.

"వచ్చేరు - యీ ఎండవేడి తగ్గడానికి మందులేదా?"

"ఋతువు మారడమే మందు."


## గర్భ నిరోధిని

శరీరారోగ్యమునకు భంగంలేకుండ కొంత కాలమువరకు గర్భం రాకుండ అవుటకు ఔషధం రు. 10 లు. చాలాకాలంవరకు రాకుండ చేయుటకు రు 25 లు. వి. పి. చార్జీ రు 1-0-0

డాక్టర్ రత్నం సన్సు,
మలకపేట బిల్‌డింగ్స్. హైదరాబాద్. దక్కన్

"సమయానికి లేని బాజా వంక నాకెనా ? మార్గం చూపండి" అన్నారు రాజుగారు.

లేహ్యాలు, గుల్కందులు, అరుఖులు, వనమూలికలు, భస్మాలు, ప్రకృతిశాస్త్రం, మురబ్బాలు, అన్నీ అటుఇటూ తిరగవేశారు. ఆలోచిస్తూ ఉన్నారు.

"ఉండడానికి వీలులేదు. యీ రాత్రి ఎంతసేపటికైనా జమాబందీపూర్తిచెయ్యండి. రేపు. ప్రయాణం సాగించాలి" అన్నారు రాజుగారు.

తెల్లవారింది. అంతా పూర్తి అయింది. దేవరాపల్లి చిట్టికొండ ఏటివాగుదగ్గర అరటితోట దేబల్లి సిరపడు అనేవాడు వేశినాడు. శిస్తు కట్టడం లేదన్నారు దివాంజీగారు.

"ఎన్నాళ్లనుంచి-ఎందుచేత"? అన్నారు రాజుగారు.

"మూడేళ్లు అయింది. ఇంతవరకు ఎందుకు వసూలు చెయ్యబడలే"దంటే ఆఫీసురికార్డు బట్టి చూస్తే మూడు మాసాలకి ఒక సముద్దారు, 5 మాసాలకి రాణా అమీను సర్వేయర్లు బదిలీ అవుతూ వచ్చేరు.

"కారణం?" అన్నారు రాజుగారు.

"అప్పటి సందర్భములబట్టి" అన్నారు దివాంజీగారు.

"మీ సంజాయిషీ నచ్చలేదు. స్వయంగా తోట చూస్తా మన్నారు."

బయలుదేరేరు. పరివారంతో కొంతదూరం పల్లకీ సవారీ ఆపవలసి వచ్చింది. అన్నీ వంతర్లు, నడకదారి తప్ప వేరు మార్గంలేదు. రాజుగారు దిగేరు. వంతర్లలోనుంచి నడుస్తున్నారు. కొంతసేపటికి పాదాలు వేడెక్కాయి - యిప్పమన్నారు జోళ్ళు - నడవడం మొదలెట్టేరు - కొంత నడిచేరు - వేడెక్కాయి పాదాలు మళ్ళా - కోపం వచ్చింది - 50 గజా లుంది. తోట-గడ్డలో యిసుక చుర్రుమంటున్నాది. లక్ష్యం చెయ్యలేదు రాజుగారు. యింకా పదిహేను గజా లుంది - తోట - ఇదంతా చూస్తున్న చర్మాల చేతగాడు. పొలంలోవున్న అరటిచెట్టు కొట్టి దవ్వతీసి - మిగిలిన దొప్పతోటి ఒక చెప్పులజత కుట్టకుండా తయారుచేసి ఏలిన వారి పాదాలముందు పెట్టేడు - తొడిగేరు రాజుగారి కాళ్లకి. వేడెక్కిన పాదాలకు చల్లగా అరటిదొప్ప తగలడంచేత నిలుచున్న పాటున నిద్రవచ్చింది రాజుగారికి - తెలివొచ్చింది. గాభరా తగ్గింది - కులాసాగా ఉన్నారు.


శిస్తుకట్టని శిరపయ్యని హాజరు పెట్టేరు.

"ఎందుకు శిస్తు కట్టడం లేదు." అని ప్రశ్నించేరు.

చిత్తం ప్రభూ, ముందరన భూమికోసం దరఖాస్తు చేసానండి. రాణా సర్వేయరుగారు భూమి కొలత చేసి రికార్డు తయారు చేస్తానని రు 25 లు పుచ్చుకున్నారండి. అయాల గొలుసుకూడా నేనే లాగేనండి. తరాత సముదారుగారు యి 1-కే రు 12 చొప్పున 10 ఏళ్ల శిస్తు నజరానా యియ్యాలన్నారండి. పట్టా వచ్చేవరకు అటూ ఇటూ ఖర్చు లవుతాయని రు 300 లు పుచ్చుకున్నారండి. ఈలోపున దస్తుకు హక్కు కరణంగారొచ్చి, పట్టా రాయాలని ముద్ర వేయించి రు 20 లు పుచ్చుకున్నారండి - మొన్న క్రొత్త సముద్దారొచ్చి మళ్లీ శిస్తు కట్టమన్నారండి. యరుగారు మరి రాలేదండి - రాణాదారుడు ఇదిగో పట్టానకలు రాయిస్తాను అని చెప్పి రు 10 లు పట్టికెళ్లినాడండి" అని ముగించాడు.

"ఇకనుంచి రాజకీయాలు మేమే స్వయంగా చూచుకుంటాము." అని చెప్పి వెంటనే రైతుకు పట్టా యిప్పించి అరటిచెప్పుల జత చేసిఇచ్చిన చర్మాల చేతగాడికి వాని పని మెచ్చుకుంటూ ఒక మాన్యం ఇచ్చి దానికి చడావు మాన్యం అని పేరు పెట్టేరు. ఇప్పటికి దాన్ని అలాగే పిలుస్తున్నారు.

---



8 వ అఖిలభారత సోషలిస్టుపార్టీ వార్షికసమావేశం. సభాధ్యక్షులు అశోక మెహతా ప్రసంగం. (శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పక్కన కూర్చున్నవారు బర్మాప్రతినిధులు:)